పత్రికా ప్రకటన

**పెట్టుబడులకు అనుకూలం విశాఖపట్నం - వీఎంఆర్డీఏ చైర్ పర్సన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు**

**వాణిజ్య, వ్యాపారాలతోనే దృఢమైన సంబంధాలు - యు.ఎస్. కాన్సులేట్ ప్రతినిధి మనోజ్ దేశాయ్**

వీఎంఆర్డీఏ, జనవరి 29: పెట్టుబడులకు, వాణిజ్య వ్యాపారాలకు విశాఖపట్నం ఎంతో అనుకూలమైనదని వీఎంఆర్డీఏ చైర్ పర్సన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు తెలిపారు. బుధవారం వీఎంఆర్డీఏ కార్యాలయం లో యు.ఎస్. కాన్సులేట్ ట్రేడ్ అండ్ కామర్స్ ప్రతినిధులు మనోజ్ దేశాయ్(Manoj Desai) , కమర్షియల్ స్పెషలిస్ట్ థియాడర్ ఇమ్మన్యూయాల్ (Theodare Immanuel), పొలిటికల్ అండ్ ఎకనామిక్ స్పెషలిస్ట్ సిబా ప్రసాద త్రిపాఠి (Siba Prasada Tripathy) లు చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు ను కలిశారు. విశాఖపట్నంలో ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టుల వివరాలు, ఐ.టి, పెట్టుబడులకు గల అవకాశాలు, మౌలిక వసతులు తదితర అంశాలపై ఆరా తీశారు.

విశాఖపట్నం త్వరలో కార్యనిర్వాహక రాజధానిగా మారనున్నదని, భోగాపురం ఇంటర్నేషనల్ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్, మెట్రో రైల్ వంటి పెద్ద ప్రాజెక్టులు రాబోతున్నాయని చైర్మన్ వివరించారు. వీఎంఆర్డీఏ శ్రీకాకుళం, విజయనగరం , విశాఖపట్నం 3 జిల్లాల్లో సుమారు 6 వేల 500 చ.కి.మీల విస్తీర్ణం లో ఉందని, వీఎంఆర్డీఏ ద్వారా మాస్టర్ ప్లాన్ ఫర్ 2041 కు తయారు చేస్తున్నామని మార్చ్ లో డ్రాఫ్ట్ పబ్లికేషన్ జరుగుతుందని తెలిపారు. ప్రపంచ స్థాయి ప్రాజెక్టులైన ప్లానిటోరియమ్ , నేచురల్ హిస్టరి పార్క్, బీచ్ రోడ్ లో ఇంటెగ్రటెడ్ మ్యూజియం తో పాటు మాస్టర్ ప్లాన్ రహదారులు, కన్వెన్షన్ సెంటర్లకు ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారని, ఈ పనులు వేగంగా పూర్తి చేయడం జరుగుతోందని వివరించారు. విశాఖను ఎడ్యుకేషనల్ హబ్ గా, మెడికల్ హబ్ గా, టూరిజం హబ్ గా మార్చడానికి ప్రభుత్వం అనేక ప్రణాళికలు చేస్తోందన్నారు.

అంతే కాకుండా స్మార్ట్ సిటి క్రింద వెయ్యి కోట్లతో పలు అభివృద్ధి పనులు , మౌలిక వసతుల ఏర్పాటు వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు.

యు.ఎస్. కాన్సులేట్ ప్రతినిధి మనోజ్ దేశాయ్ మాట్లాడుతూ విశాఖపట్నం సంస్కృతి, భౌగోళిక అంశాలు, వాతావరణం, మౌలిక వసతులు, సహజ సౌందర్యాలు ఆకట్టుకున్నాయని, పెట్టుబడులకు సుముఖంగా ఉన్నామని తెలిపారు. ఏ ఏ రంగాలలో పెట్టుబడులు పెట్టవచ్చో అధ్యయనం చేస్తున్నామని, అందుకోసం పలు ప్రాంతాలను, అంశాలను పరిశీలిస్తూ అధికారులను సంప్రదిస్తున్నామని అన్నారు. వాణిజ్య, వ్యాపారాలతోనే దృఢమైన సంబంధాలు ఏర్పడతాయని, గత కొన్ని శతాబ్ధాలనుండి భారత దేశానికి యు.ఎస్ కు వ్యాపార సంబంధాలు ఉన్నాయని, అనేక మందది భారతీయులు యు.ఎస్. లో పెద్ద పెద్ద కంపెనీ లు నడుపుతున్నారని, ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ లో విద్యావంతులు, సమర్ధులైన యువకులు ఉన్నారని పేర్కొన్నారు. ద్వై పాక్షిక వాణిజ్య వొప్పందాలతో రెండు దేశాలు పరస్పరం లాభపడతాయని అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలే ప్రాతిపదికగా పని చేస్తామని, విశాఖపట్నం లో పెట్టుబడులకు అన్నివిధాల అనుకూలంగా ఉన్నట్లు గ్రహించామని అన్నారు. ఏ ప్రొజెక్టుకైనా మౌలిక వసతులు, సి.ఎస్.ఆర్ , లేబర్ రైట్స్ తదితర అంశాలను దృష్టి లో పెట్టుకోవడం వల్లనే సుస్థిర పెట్టుబడులు పెట్టడం జరుగుతుందని అన్నారు. కమిషనర్ పి. కోటేశ్వర రావు సమావేశం కోసం విజయవాడ వెళ్ళేరని, వారితో సంప్రదించి అన్నీ ప్రొజెక్టులతో సమగ్ర నివేదికను అందిస్తామని చైర్ పర్సన్ తెలిపారు.

జారీ: పి. ఆర్. ఓ, వియంఆర్డిఏ.